


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం । 5 । సెప్టెంబర్ । 2024 । పేజీలు : 8




# వదలని వానమ్మ..!

## చేను చెరువై... గుండె బరువై

## ఉమ్మడి జిల్లాను ముంచెత్తిన వరద

## ధ్వంసమైన రోడ్లు ... అలుగుపోస్తున్న చెరువులు

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ నష్టం



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 04, వాన తగ్గలేదు... వరద కు ఆటంకమే లేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో జనం ఆగమాగమవుతోంది. రోజు వారీ పనులకు ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. చెరువులు, కుంటలు నిండుకుండల్లా మారాయి. ప్రమాదం అంచుకు చేరడంతో రైతులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వరి, పత్తి , మిర్చి పంటలు దెబ్బ తింటున్నాయి. మొక్క దశలోనే పంటలు మిగతా 2లో..



# క్లౌడ్ బ్రస్ట్ గెయిల్స్‌తో అడవి విధ్వంసం

## 500ఎకరాలలో నేలకొరిగిన 50 వేల చెట్లు

## 37 ఏళ్ల సర్వీసులో ఈ పరిస్థితి చూడలేదు

## ఐదు ఏళ్లలో అడవిని యధావిధిగా చూడవచ్చు

## పది రోజుల్లో సర్వే పూర్తి చేసి ఒక నిర్ధారణకు వస్తాం

## వివరాలు వెల్లడించిన పిసిసిఎఫ్ఓ ఆర్ఎం డోబ్రియల్

తాడ్వాయి ఆగష్టు 04మేజర్ న్యూస్ సూర్య: గత నెల31 శని వారం రాత్రి ఉరుములు మెరుపులు, ఈదూరుగాలులు,జడివానతో సుమారు 500 ఎకరాలలో 50 వేలకు పైగా వివిధ రకాల వృక్షాలు నేలకోరిగాయి. సంఘటనపై బుధవారం పిసిసిఎఫ్ఓ ఆర్ఎం డోబ్రియల్‌తో పాటు ఉమ్మడి వరంగల్ ఖమ్మం కరీంనగర్ జిల్లాల అటవీ శాఖ అధికారులు మండలంలోని తాడ్వాయి మేడారం మిగతా 2లో..

## నేల కొరిగిన మావోయిస్టు అగ్రనేత



ఎన్ కౌంటర్ లో మావోయిస్టు అగ్రనేత ఏసోబు మృతి

ఆయన స్వగ్రామం హనుమకొండ జిల్లా టేకుల గూడెం

ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ ఎన్‌కౌంటర్ లో మృతి

అంచలంచెలుగా ఎదిగిన తొలితరం నేత

8 లో



## దెబ్బతిన్న రైల్వే ట్రాక్ పునరుద్ధరణ

రైలుబండ్ల రాకపోకలు షురూ

యధావిధిగా నడిచిన గోల్కొండ ఎక్స్ ప్రెస్

2 లో

## గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

2 లో



# క్లౌడ్ బ్రస్ట్ గెయిల్స్‌తో అడవి విధ్వంసం



మొదటి పేజీ తరువాయి..

మార్గ మధ్యలో గల విధ్వంసం అయిన అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు. అడవిలో పర్యటించిన అధికారులతో డోబ్రియల్ విలేకరులతో మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల ప్రభావం క్లౌడ్ బ్రెస్ట్ గెయిల్స్ స్టాంమ్ లాగా ఏర్పడి మైక్రో క్లౌడ్స్ కిందకు రావడంతో ఈ విధ్వంసం జరిగిందని అనుకుంటున్నామని తెలిపారు.ఈ ప్రాంతంలో మంచి నేల ఉన్నదని కొన్ని చెట్లు ఒక్క ఫీట్ వరకు భూమిలోకి వేర్లు వెళ్లాయని దీంతో గాలి నలు దిశల నుండి రావడంతో చెట్లు కూలిపోయాయని కొమ్మలు విరిగి పోయాయని పలు రకాల చెట్లు వేర్లతో సైతం పడిపోయాయి అన్నారు. ఇది అంతా లోకల్ క్లైమేట్ కండిషన్ తో జరిగిందని వివరించారు.హిమాచల్ ప్రదేశ్,ఉత్తరాఖండ్ లలో దీన్ని క్లౌడ్ బ్రస్ట్ అంటామని ఈ ప్రాంతంలో అదే మిక్స్ అయిందని వివరించారు.ఒకేసారి ఉరుములు మెరుపులు మేఘాలు,వర్షం గాలితో రావడంతో ఈ పరిస్థితి జరిగిందన్నారు.వృక్షాల వేర్లు బలంగా లేవని చాలా దూరం భూమిలోకి వేర్లు వెళ్ళని కారణాలతో సునాయాసంగా పడిపోయినట్లు జరిగింది అన్నారు.పైననే మినరల్స్ దొరకడం వలన వేర్లు లోతుకు భూమిలోకి వెళ్లలేదన్నారు.నా 37 సంవత్సరాల సర్వీసులో ఇంతవరకు ఈ పరిస్థితి చూడలేదని తెలిపారు. దీనిపై మెట్రోలాజికల్ డిపార్ట్మెంట్ ఎన్ఆర్ఎస్ ఎ సంస్థ లతో సర్వే చేయించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.దీనిపై స్పెషల్ రిపోర్ట్ తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రానికి సమర్పిస్తామని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు ఉన్నందున పూర్తి సర్వే డ్రోన్ల ద్వారా నే పరిశీలించి 500



ఎకరాలలో 50 వేల చెట్లు కూలిపోయినట్లు తెలుసుకుంన్నామని మరో 10 రోజులలో పూర్తి సమాచారం తెలుసుకుంటామని వివరించారు.ఈ ప్రదేశంలో సహజంగానే చెట్లు పెరుగుతాయని నేల బాగుందని ఐదేళ్లలో భారీగా అడవి పెరుగుతుంది మళ్లీ యధావిధిగా ఈ ప్రాంతంలో అడవి దట్టంగా మారుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలేశ్వరం భద్రాద్రి, కొత్తగూడెం సిసిఎఫ్ఓ లు ఏ ప్రభాకర్,భీమ నాయక్ తో పాటు డిఎఫ్ఓ రాహుల్ కిషన్, స్థానిక ఎఫ్ డి ఓ వజ్రారెడ్డి, ఎఫ్ ఆర్ ఓ లు సత్తయ్య, కృష్ణవేణి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు బీట్ ఆఫీసర్లు సిబ్బంది తదితరులున్నారు.





## దెబ్బతిన్న రైల్వే ట్రాక్ పునరుద్ధరణ

కేసముద్రం, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలో శనివారం సాయంత్రం నుండి ఆదివారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షం వల్ల వరద ఉధృతితో కేసముద్రం మండలంలోని ఇంటికన్నె,తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ల సమీపంలో రైల్వే ట్రాక్ కింద కంకర, మట్టి కొట్టుకుపోయి అప్ అండ్ డౌన్ రైలు పట్టాలు గాలిలో తేలియాడగా కాజీపేట్,డోర్నకల్ జంక్షన్ల మధ్య రైలుబండ్ల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయిన విషయం పాఠకులకు విధితమే. వెంటనే అప్రమత్తమైన రైల్వే అధికారులు ఉన్నతాధికారుల ఆదేశానుసారము ఆదివారం సాయంత్రం నుండే రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులు ప్రారంభించారు.దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ సైతం సంఘటన స్థలాలను సందర్శించి రైల్వే ట్రాక్ వెంటనే పునరుద్ధరించి రైళ్లు యధావిధిగా నడిచేలా చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులను ఆదేశించడంతో రైల్వే అధికారులు,సిబ్బంది రేయనక పగలనక నిర్విరామంగా శ్రమించి దెబ్బతిన్న ట్రాక్ ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించారు. మరమ్మతులు చేసిన ట్రాక్ పై మంగళవారం సాయంత్రం రైల్వే అధికారులు గూడ్స్ రైలుతో ట్రయల్ రన్ నిర్వహించారు.ట్రయల్ రన్ విజయవంతం కావడంతో బుధవారం గుంటూరు నుండి సికింద్రాబాద్ వెళ్లే గోల్కొండ ఎక్స్ ప్రెస్ తోపాటు పలు రైళ్లు యధావిధిగా నడిచాయి. కాగా పగలు,రాత్రి నిర్విరామంగా పనిచేసి రైల్వే ట్రాక్ ను పునరుద్ధరించి,రైళ్లు యధావిధిగా నడిచేందుకు శ్రమించిన రైల్వే అధికారులు,సిబ్బందిని ప్రజలు అభినందిస్తున్నారు.

## గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



నెక్కొండ సెప్టెంబర్ 04: నెక్కొండ మండలం గుండ్రపల్లి శివారు వట్టేవాగులో కొట్టుకుపోయిన ఓ వ్యక్తి మృతదేహం బుధవారం లభ్యమయింది. మండలంలోని గుండ్రపల్లి కి చెందిన షేక్ హాజ్మత్ (35) అనే యువకుడు మరో ఇద్దరితో కలిసి మంగళవారం రోజు పొలం పనులకు వెళ్ళాడు .తిరిగి వచ్చే క్రమంలో గుండ్రపల్లి వద్ద వాగు దాటుతూ వివాహ ఉధృతికి అదుపుతప్పి కొట్టుకుపోయాడు. సమాచారం అందుకున్న పోలీసు రెవెన్యూ పంచాయతీరాజ్ యంత్రాంగం గాలింపు చర్యలు వాగు పరిసర ప్రాంతాల్లో ఆరా సిఐ చంద్రమోహన్ నెక్కొండ ఎస్సై మహేందర్ తాసిల్దార్ రాజకుమారి ఆధ్వర్యంలో సిబ్బంది గాలింపు చేపట్టారు.వాగు దాటుతుండగా గల్లంతైన వ్యక్తి మడి పెల్లి సమీపంలో శవమై తేలాడు. గల్లంతైన వ్యక్తిని గుర్తించినట్లు బంధువులు తెలిపారు. నెక్కొండ ఎస్సై మహేందర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇంటి పెద్దను ప్రమాదంలో కోల్పోవడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరయింది బాధ్యత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు ఈ సంఘటనతో కొండపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుమకున్నాయి.

# వదలని వానమ్మ....!



మొదటి పేజీ తరువాయి..

నీటి పాలవుతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆపార నష్టం....

ఉమ్మడి జిల్లాలో వర్షాల వల్ల ఆపార నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు. వరంగల్ పరిధిలో మూడు రోజుల పాటు ఎడ తెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్ల సుమారు 18 కోట్ల మేర అస్తి నష్టం జరిగినట్లు బల్దియా అధికారులు ప్రాథమిక అంచన వేశారు. ఇప్పటికి 18 కోట్ల వరకు నష్టం జరిగిందని ఇంకా కొన్ని ప్రాంతాలలో పర్య టించి నష్టాన్ని గుర్తించాల్సి ఉందని బల్దియా ఇంజనీరింగ్ అధికారలు



వెల్లడించారు. హనుమకొండ ప్రాంతంలో 10 కోట్లు, వరంగల్ ప్రాం తంలో 8 కోట్ల వరకు అస్తి నష్టం జరిగినట్లు వెల్లడించారు. మరో 4 కోట్ల వరకు నష్టం వాటిలే అవకాశాలు ఉన్నాయని అధికారులు పేర్కొంటు న్నారు. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 104 చెరువులు, కుంట లకు గండ్లు పడినట్లు అధికారులు ప్రాథమికంగా నివేదించారు. హను మకొండ జిల్లాలో రెండు , వరంగల్ జిల్లాలో రెండు, మహబూబాబాద్ జిల్లాలో 78, జనగామ జిల్లా ఏనిమిది జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో 8, ములుగు జిల్లాలో ఆరు చెరువులు ధ్వంసం అయినట్లు అధికారులు ప్రాథమికంగా అంచన వేశారు. వీటిని తాత్కాలికంగా మరమ్మతులు చేసేందుకు సుమారు 4 కోట్లు , శాశ్వత చర్యలకు సుమారు 10 కోట్ల వరకు ఖర్చు అవుతాయని అధికారులు అంచన వేశారు. ఉమ్మడి జిల్లాలో 47 గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉమ్మడి జిల్లా లో 60 వేల ఎకరాల్లో వరి, పత్తి మొక్కజొన్న తదితర పంటలు దెబ్బతిన్నట్లు అంచనాలు వేశారు. ఇంకా వరద నష్టం పై అధికారుల అంచనాలు సర్వేలు కొనసాగుతున్నాయి. ఇక జనగామ జిల్లా లో 141 కిలో మీటర్ల వరకు రోడ్లు కోత కు గురైనట్లు అధికారులు అంచన వేశారు. జనగామ జిల్లాలోని బచ్చన్నపేట, నర్మెట , జనగామ , తరి గొప్పుల, లింగా ఘనపురం, దేవరుప్పుల, రఘునాథపల్లి, స్టేషన్ ఘ న్పూర్ , జఫర్ గడ్ మంలాల పరిధిలో అర్ అండ్ బి , పంచా యతీ రాజ్ శాఖ కు చెందిన రోడ్లు కోతకు గురయ్యా యి.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య:ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. క్షేత్ర స్థాయి నుండి ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. సహాయక చర్యలు, పునరావాస కేంద్రాలు ఏర్పాట్లలో అలసత్వం వహించొద్దని సూచించారు. ముంపు ప్రాంతాల ప్రజల రక్షణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అధికార యంత్రాంగం అన్ని సమయాలలోను అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు అత్యవసర సేవలకు కలెక్టరేట్ తో పాటు అన్ని మండలాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సేవలకు ప్రజలు కలెక్టరేట్ నందు 24 గంటలు పనిచేయు విధంగా ఏర్పాటు చేసిన 9030632608, 18004 251123 కంట్రోల్ రూము నంబర్లకు ఫోన్ చేయాలని అన్నారు. ప్రభుత్వ సిబ్బంది అత్యవసర సేవల్లో ఉన్నందున ఎలాంటి సెలవులు అనుమతించ బడవని తెలిపారు. ప్రజలు విపత్కర పరిస్థితుల్లో ఉన్నారని యంత్రాంగం అన్ని తానై పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. పశువులను మేతకు బయటికి వదలొద్దని ఆయన తెలిపారు.విపత్కర పరిస్థితిల్లో ప్రజలు

## ఆకేరు వాగు ప్రవాహిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు

### - సీజనల్ వ్యాధితో పరిసరాలు పరిశుభ్రత పాటించాలి

### - ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రవి నాయక్



మరిపెడ,సెప్టెంబర్ 04,మేజర్ న్యూస్(సూర్య): ఆకేరు వాగు ప్రవహిత ప్రాంతాలలో వైద్య శిబిరాలను నిర్వహించి సీజనల్ వ్యాధితో అప్రమత్తంగా ఉండాలని మరిపెడ ప్రభుత్వ వైద్య అధికారి డా.గుగులోతు రవి నాయక్ అన్నారు. బుధవారం మరిపెడ మండలంలోని సీతారాం తండా,బాల్ని ధర్మారం, ఉల్లేపల్లి ,గిరిపురం, ఎల్లంపేట గ్రామాలలో మరియు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ గురుకులాలో వైద్య శిబిరాలు నిర్వహించారు.ఈ శిబిరాలలో మొత్తం 230 మందికి పరీక్ష నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిం దన్నారు .ప్రజలు ఈ సీజన్లో పరిసరాలను పరిశుభ్రత పాటించి దోమలు, ఈగలు,ఇంటి పరిసరాలను లేకుండా జాగ్రత్త పడాలన్నారు. సంబంధిత వ్యాధులు,జ్వరాలు వస్తే స్థానిక వైద్య సిబ్బందికి వస్తే స్థానిక వైద్య సిబ్బందికి తెలియపర చాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య, పల్లె దావఖాన సిబ్బంది అఖిల,సిరి,సాయి శ్రీ, సూపర్వైజర్ కృష్ణ,సుదర్శన్, ఆచార్యులు,నరసయ్య, ఏఎన్ఎంఎస్ పద్మ, రాములమ్మ,తులసి, మోహినమ్మ,నాగమణి,శ్రీదేవి ఘ్నూన్సీ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో సందర్శించిన ఎంపీడీవో

### విద్యార్థుల రాకపోకలపై అప్రమత్తంగా ఉండాలి

నెక్కొండ సెప్టెంబర్ 4: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యార్థులు పాఠశాలలకు వచ్చేటప్పుడు తిరిగి ఇంటికి క్షేమంగా వెళ్లే లాగా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని నెక్కొండ ఎంపీడీవో దయాకర్ గారు కోరారు. నెక్కొండ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను బుధవారం సందర్శించారు. మండలంలోని అప్పలరావుపేట ఉన్నత పాఠశాల ,ప్రాథమిక పాఠశాల ,అంగన్వాడి కేంద్రాలతో పాటు పలు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల తరగతి గదులు స్థితిగతులపై ఆరా తీశారు. విద్యార్థుల ఉపాధ్యాయుల నమోదును పరిశీలించారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

### -దాతల సహాయం మరువలేనిది : అబ్బు సతీష్




కన్నాయిగూడెం సెప్టెంబర్ 04(మేజర్ న్యూస్ సూర్య ): కన్నాయిగూడెం మండలం కంత నపల్లి గ్రామంకు చెందిన కంపల్లి సరస్వతి తీ/గా సాంబశివరావు ఇద్దరు చిన్న పిల్లలు గత వారం రోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ వరంగల్ లోని యం.జి.యం.హాస్పిటల్ అడ్మిట్ అయ్యారు. గత నాలుగు రోజులుగా ట్రీట్మెంట్ తీసుకున్నారు.కిడ్నీలు ఫెయిల్ అయ్యాయని డాక్టర్స్ చెప్పగా పరిస్థితి బాగా సీరియస్ గా ఉండటంతో వరంగల్ ప్రయివేట్ హాస్పిటల్ లో అడ్మిట్ చేసారు.అక్కడ రోజుకు 1లక్ష రూపాయలు ఖర్చు అవుతున్నాయి. సరస్వతి వాళ్ళది పేద కుటుంబం కావడంతో దాతలు సహాయం చేసి మా అమ్మ ప్రాణాలు కాపాడగలరని పిల్లలు వేడుకొగా ముప్పనపల్లి సహాయ నిధి దాతల సహాయంతో బుధ వారం రోజున వరంగల్ హాస్పిటల్ కు వెళ్లి సరస్వతిని పరామర్శించి 17వేల రూపాయలు ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో యం.డి. ఫైజోద్దీన్,వనం ప్రకాష్,తిప్పనపల్లి కిరణ్, తూరం రమేష్, ఏజాజ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల్లో వేగం పెంచాలి

### 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్



గీసుగొండ సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలైన గరీబ్ నగర్ లో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఉత్పన్నమయ్యే పారిశుద్ధ్య ,వాటర్ సప్లయ్ కి సంబంధించిన పలు సమస్యలపై పలు వీధులలో మున్సిపల్ సిబ్బంది, గ్రామ పెద్దలతో స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత బీ.ఆర్.యస్ పార్టీ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పై ప్రత్యేక చొరవతో ప్రధాన మురుగు కాల్వల స్థాయి,రోడ్ల ఎత్తు,నాణ్యత పెంచి నిర్మించడం లాంటి పలు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గరీబ్ నగర్ నీట మునగకుండ ఉందని అన్నారు.పలు వీధులలో పేరుకుపోయిన చెత్త,మురుగు కాలువలు శుభ్రం చేయాలని ల్,శానిటేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ జవాన్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో గరీబ్ నగర్ బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు బాధితులకు రెడ్ క్రాస్ చేయూత

### నిత్యావసర వస్తువులతోపాటు దుప్పట్ల పంపిణీ



నెల్లికుదురు సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్(సూర్య): గత మూడు రోజులు కురిసిన వర్షాలకువాగులు వంకలు పొంగి చెరువు కట్టలు తెగి వరద ముంపుకు గురైనమండల బాధితులకురెడ్ క్రాస్ సహాయంగా చేయూత నందించింది.బుధవారం మండలంలోని రావిరాల గ్రామంలోవరద ముంపుకు గురైన బాధితులకురెడ్ క్రాస్ ఆధ్వర్యంలోపివి ప్రసాద్, ఉపాధ్యక్షులు డాక్టర్ నెహ్రూనాయక్, కోశాధికారి మాధవిపెద్ది వెంకట్రెడ్డి నిత్యవసర వస్తువులతో పాటుగా దుప్పట్లు పంపిణీ చేశారు. చెరువు కట్ట తెగిఊరు మొత్తం నీటి ముప్పుకు గురి కావడంచాలా దురదృష్టకరమని అన్నారు. బాధితులకు మా వంతు సహాయం చేస్తున్నావని అన్నారు.ఈ కార్యక్రమంలోమండల ప్రత్యేక అధికారిజీనుగు మరియన్న,తహసిల్దార్ కే రాజు,ఎంపీడీవో బాలరాజు,డిప్యూటీ తాసిల్దార్ తరంగిణి,పంచాయతీ కార్యదర్శి అరుణ,మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## వరద ప్రవాహ ప్రాంతాలలో చేపల వేటకు వెళ్లొద్దు

### ఎస్ఐ చిర్ర రమేష్ బాబు



నెల్లికుదురు సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్(సూర్య): ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో వాగులో వంకలు రహదారులకు వరద ప్రవాహంఉధృతంగా ఉండడంతో చేపల వేటకు వెళ్లొద్దని ఎస్సైచిర్ర రమేష్ బాబు తెలిపారు. బుధవారం మండలంలో నిరావిరాల ,ఆలేరు ,వావిలాల వరద ప్రవాహ ప్రాంతాలలోఎస్సై పెట్రోలింగ్ నిర్వహించి, వరదలో చేపల వేటకు వెళ్లిన వారికిఅవగాహన కల్పించారు.అనంతరం గత మూడు రోజుల్లో కురిసిన వర్షానికి వరద ఉధృతి ఎక్కువగా ఉందని,వచ్చే రెండు రోజుల్లోభారీ వర్షాలు ఉన్నందునవరద ప్రవాహ ప్రాంతాలలో చేపలవేటకు వెళ్లొద్దని హెచ్చరించారు.

## శ్వేతార్కలో ఘనంగా శాకంబరి ఉత్సవం



కాజీపేట సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ పట్టణం హనంకొండ జిల్లా కాజీపేట విష్ణుపురం లోని స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో 2024 గణపతి నవరాత్రి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా స్వామివారికి సప్తవరణాభిషేకన పూజా కార్యక్రమం అత్యంత వైభవ వేదంగా జరుపబడింది. అనంతరం ఆలయంలో ఉన్నటువంటి ఆది గణపతికి వనంలో ప్రసన్న గణపతి గా అలంకారం చేయడం జరిగింది. బ్రహ్మశ్రీ కులకర్ణి మహేష్ శర్మ, గజవాడ అనంత చార్యుల ఆధ్వర్యంలో గణపతి సూక్త సంపుటిత దుర్వా గణపతి హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఋగ్వేద పండితులు జోషి మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో కొలువై ఉన్న అన్నపూర్ణాదేవికి అభిషేకం నిర్వహించి శాకంబరి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ వైదిక నిర్వాహకులు మాట్లాడుతూ శాకంబరీ దేవి వృత్తాంతాన్ని వివరిస్తూ అమ్మవారి అనుగ్రహం ఉంటే ఆకలి బాధలు ఉండవని, రోగ నివారణ జరుగుతుందని, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారుతామని, గణపతి క్షేత్రంలో ఉన్న అమ్మవారికి శాఖాంబరి ఉత్సవాన్ని జరపడం విశేషమని అన్నారు. ఈ దేవాలయంలో నిరంతర అన్నదానము జరుగుతుంది. అన్నపూర్ణాదేవి శ్వేతార్క గణపతి అనుగ్రహం వల్లనే జరుగుతుందని తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో అంకేశ్వరపు సుజాత, అయిత ఉమాదేవి, రమాదేవి, విజయలక్ష్మి, అనురాధ, జయమ్మ, భాగ్యలక్ష్మి, సునంద, మంజుల, ఉమారాణి, అరుణ, కల్పనా, సరోజా, తుమ్మ శ్రీనివాస్, అయిత మణిదీప్, వంశీ, హర్షన్, పవన్ రాజ్, మనీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యూత్ నాయకులను భారీ మెజార్టీతో గెలిపించాలి

### కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు కన్నం సందీప్



చెన్నారావుపేట సెప్టెంబర్ 4 (సూర్య మేజర్ న్యూస్): కాంగ్రెస్ యూత్ నాయకులను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు కన్నం సందీప్ కోరారు. బుధవారం యూత్ ఎన్నికలలో భాగంగా మండలంలోని పాపయ్యపేట, అమృతండా గ్రామాలలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవి రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి సూచనల మేరకు యూత్ సభ్యులందరికి ఐ వై సి ఏ పి పి మెంబర్ షిప్ గురించి వివరించి ప్రచారం నిర్వహించారు. రాబోయే యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులను భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యూత్ నాయకుడు సాయి, అమృతండా మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, బోడ ప్రవీణ్, బోడ కృష్ణ, బానోత్ విజయ్, బోడ నవీన్, తేజావత్ తిరుపతి, సతీష్, రాంబాబు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# బమ్మెర పోతన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

పాలకుర్తి, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్: బమ్మెర పోతన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.బుధవారం నాడు, జిల్లాలోని పాలకుర్తి మండలంలోని బమ్మెర గ్రామ పంచాయతీ పరిధిలో గల బమ్మెర పోతన నిర్మాణ పనుల పురోగతిని బమ్మెర ప్రాజెక్టు ఛైర్మన్ బి. వెంకట పాపారావు, డైరెక్టర్ పాండురంగారావు లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా





జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బమ్మెర పోతన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం వల్మిడి గ్రామ పంచాయతీ పరిధిలోని రామాలయాన్ని, పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాలను సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయంలోని కళ్యాణ మండపం, స్మృతి వనాన్ని పర్యవేక్షించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట పర్యాటక శాఖ అధికారి బి. వెంకట్ రెడ్డి, ఆర అండ్ బీ ఈఈ హుస్సేన్, ఇరిగేషన్ ఈఈ ప్రవీణ్, ఎంపిడిఓ రాములు, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే మా గ్రామానికి రవాణా సౌకర్యాలు కల్పించాలి



నెల్లికుదురు సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) ఇటీవల కురిసిన వర్షానికి వరద ఉధృతిపెరిగి ఊరు మొత్తంధ్వంసమైనపట్టించుకునే వారు లేరని తక్షణమే మా గ్రామానికిరవాణా సౌకర్యాలు కల్పించాలని బిఆర్ఎస్ వి యువ నాయకులు వివేక్ అన్నారు. బుధవారం మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామానికి తక్షణమే రవాణా సౌకర్యం కల్పించి,నష్టపోయిన రైతుల కుఎకరానికి 30 వేల చొప్పున ప్రభుత్వం అందివ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వివేక్ మాట్లాడుతూ మా చెరువు కట్ట తెగిచెరువు పరివాహక ప్రాంతాలలో ఉన్న 1200 ఎకరాల పంట భూములు నీట మునిగాయని,ప్రధాన రహదారిభారీగా నెర్రలు భాసిపూర్తిస్థాయిలో రాకపోకలు బంద్ అయ్యాయనిఅన్నారు.అత్యవసర అంబులెన్స్ సేవలకు కూడా



దూరమయ్యామని అన్నారు. ఎమ్మెల్యే వచ్చి పరిశీలించిఎటువంటి స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంచాలా దురదృష్టకరమని అన్నారు.ఇకనైనా మా గ్రామానికి రవాణా సేవలుసదుపాయాలు చేకూర్చాలని కోరారు.

## నష్టపోయిన పంట పొలాలను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి

### భూక్య మహేందర్ నాయక్

ఇనుగుర్తి, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీగా కురిసిన వర్షాలకు ఇనుగుర్తి మండల కేంద్రంలో దేశంలోనే అత్యధిక వర్షపాతం నమోదు అయిన విషయం తెలిసిందే.. ఎడతెరిపి లేకుండా రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు ప్రాంతాల్లో పంట పొలాలు వరద ప్రవాహానికి కొట్టుక పోయి రైతుకు తీరని అకాల లోటును మిగిల్చాయి.వర్షం కారణంగా నష్టపోయిన పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్ బుధవారం రోజున క్షేత్రస్థాయిలో సందర్శించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ మండలంలో 675 ఎకరాల మేర పంట పొలాలు వర్షం కారణం వల్ల నష్టపోయాయని అంచనా వేశామని అన్నారు.పంట నష్ట పోయిన రైతులందరికీ విధిగా నష్టపరిహారాన్ని అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.పంట పొలాలు నష్టపోయిన రైతులందరూ తమ ఆధార్ కార్డు,బ్యాంక్ పాస్ బుక్,పట్టా పాస్ బుక్ జిరాక్స్ కాపీలను మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ కూడా పాల్గొన్నారు.



# గ్రామాల్లో సానిటైజేషన్ పక్కాగా నిర్వహించాలి



**వరద బాధితులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ**

**ధ్వంసమైన ధృవపత్రాల జారికి అధికారులకు ఆదేశాలు**

**అంటువ్యాధులు,విష జ్వరాలు ప్రభలకుండా వైద్యశిబిరాల ఏర్పాటు**

**బాధితుల ఇంటింటికి వెళ్లి పరిస్థితి పై ఆరా**

**జరిగిన నష్టాన్ని త్వరితగతిన నివేదికలివ్వాలని ఆదేశాలు**

**రోడ్లు మరమత్తులు త్వరితగతిన చేపట్టాలి**

**డోర్నకల్ సీరోల్ మండలాల పర్యటనలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





కురవి, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): భారీ వర్షాల కారణంగా వరదలతో దెబ్బతిన్న డోర్నకల్, సీరోలు మండలాల్లో విస్తృతంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం విస్తృతంగా పర్యటించారు.ఈ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సిరోలు మండలం, దుబ్బతండ, మోదుగులగూడెం, డోర్నకల్ మండలం ములకలపల్లి,లో భారీ వర్షాలు, వరదలకారణంగాదెబ్బతిన్న,ప్రాంతాలు ,ములకలపల్లి లోని (120), దుబ్బగడ్డ తండా, (45), మోదుగుగడ్డ తండా (40) లలో ఇంటింటికి తిరిగి సందర్శించి దుప్పట్లు పంపిణీ చేశారు.ములకలపల్లి- తిరుమలాయపాలెం అప్రోచ్ రోడ్డు, ములకలపల్లి -ఖమ్మం రోడ్డు, వెంటనే మరమ్మత్తులు చేయుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించి నివేదికలు సిద్ధం చేయాలని, గృహాల యొక్క స్థితిగతులు, తెలుసుకొని నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు.గ్రామాలలో పక్కాగా సానిటేషన్ నిర్వహించి అంటువ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.ప్రతి ఇంటిలోని వ్యక్తులను వైద్య పరీక్షలు నిర్వహించాలని వారికి కావలసిన మందులు పంపిణీ చేయాలని, ప్రస్తుతం వారు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు, గృహాలలో తడిసిన సర్టిఫికెట్స్, పట్టేదారు పాస్బుక్కులు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, తదితర సర్టిఫికెట్స్ కోల్పోయిన వారి వివరాలు సేకరించి చర్యలు తీసుకోవాలని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు.రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలు, వాగులు, పశువుల ప్రాణనాష్టం, పంటల నష్టం, ఆస్తి నష్టం వివరాలు సేకరించుటకు ప్రత్యేక అధికారులను నియమించి,వెంటనే సర్వే పూర్తి చేయాలని, అట్టి నివేదికను ప్రభుత్వానికి అందజేసి వారికి కావాల్సిన సౌకర్యాలను కల్పించుటకు చర్యలు తీసుకోవాలని, సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు,రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపినందున, జిల్లాలోని అధికారులు అందరూ కార్య స్థానం వదిలి వెళ్ళుటకు అనుమతి లేదని, సెలవులో ఉన్న అందరూ సిబ్బంది విధులకు హాజరై, వర్షాలు వరద బాధితులకు సహాయం అందించాలని ఆయన సూచించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన ప్రకారంగా జిల్లాలో ప్రతి మండలానికి అధికారులు,ప్రత్యేక బృందాలను నియమించమాని, వారు వరద బాధిత ప్రాంతాలలో పర్యటన చేస్తూ విధులు నిర్వహిస్తూ ప్రజలకు వైద్యం, మౌలిక వసతులు కల్పన, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డోర్నకల్, సీరోలు, మండల ప్రత్యేక అధికారులు జెడ్పి సీఈవో నర్మదా, వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, తహసిల్దార్స్ కృష్ణవేణి, శారద, ఎంపీడీవో శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబానికి రూ.10వేల పరిహారం



### వరద బాధితులకు అండగా ఉంటాం.. ఎమ్మెల్యే మురళి నాయక్

వరద ప్రవాహానికి తెగిపోయిన ఉప్పరపల్లి చెరువుకట్టను పరిశీలించిన ఎమ్మెల్యే

కేసముద్రం, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య);వరద బాధిత కుటుంబాలకు ఒక్కొక్క ఇంటికీ రూ.10వేల పరిహారం ప్రభుత్వం ద్వారా అందజేసి బాధితులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మురళి నాయక్ హామీ ఇచ్చారు. కేసముద్రం మండల కేంద్రంలో అకాల వర్షానికి ఇండ్లలోకి నీరు చేరి నష్ట పోయిన బాధిత కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే మురళీ నాయక్ ఇంటింటికి తిరిగి పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నష్ట పోయిన వారికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లిస్తుందన్నరు. అలాగే వ్యాపారస్తులు గాని జీవనం కోల్పోయిన చిరు వ్యాపారులకు కూడా ఆర్థిక సహాయం అందిస్తామన్నారు.అలాగే అమరవీరుల స్థూపం పక్కన ఉన్నటువంటి మురికి కాలువలను పరిశీలించారు.అక్కడ నివసించే ప్రజలు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ ఇష్టానుసారంగా ప్రజలు నివసించే ఇళ్ళ పక్కన లోతైన అండర్ బ్రిడ్జి లను కట్టడం వల్ల వరద ప్రవాహం నేరుగా ఇళ్ళలోకి చేరి ఇబ్బందులకు గురవుతున్నరన్నారు. వాటిని తొలగించి బాధిత ప్రజల ఇబ్బందులను తొల గిస్తమన్నారు. అనంతరం సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. ధ్వంసం అయిన రోడ్ల మరమ్మత్తులను వెంటనే చేపట్టాలన్నారు.

#### ఉప్పరపల్లి చెరువు కట్టను సందర్శించిన ఎమ్మెల్యే

వరద ప్రవాహనికి ఉప్పరపల్లి గ్రామంలో తెగిపోయిన చెరువు కట్టను ఎమ్మెల్యే మురళి నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చెరువు కట్ట తెగిపోయి పంట నష్టపోయిన రైతులకు తక్షణమే ఎకరానికి పదివేల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని రైతులు ఎవరు ఆధైర్య పడవద్దని



భరోసనిచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి చెరువు కట్టను మరమ్మత్తులు చేసే ప్రక్రియను త్వరగా ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, టీపీసిసి సభ్యులు గుగులోత్ దస్రు నాయక్, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న, పట్టణ అధ్యక్షులు రావుల మురళీ, వేముల శ్రీనివాస్ రెడ్డి, బట్టు శ్రీనివాస్,చిలువేరు సమ్మయ్య గౌడ్,తరాల వీరేష్ యాదవ్, ఎండి అయ్యూబ్ ఖాన్, గొల్లేపల్లి మహేందర్, ఎండి నవాజ్, తాజుద్దీన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరిగే విజేందర్, ముదిగిరి సాంబయ్య, బాణోత్ వెంకన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ సభ్యులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే**

**డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు**



పరకాల రూరల్ సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్: పరకాల మండలం పోచారం గ్రామానికి చెందిన ఇప్పి శంకర్.బింగి మల్లయ్య. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతి చెందిన వారి కుటుంబాలను బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల రూలర్ మండల అధ్యక్షులు ముష్కే దేవేందర్ .జంగిలి రాజేందర్ .సుర సంతోష్ . కొయ్యడ రమేష్ . భాస్కర్ . ఇప్ప కిరణ్ .కంచ శ్రీకాంత్.మామిడి బిక్షపతి .స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పాఖల మత్తడి ఏటివాగు పరిశీలన

## ఆర్డీఓ కృష్ణవేణి - ఎంఆర్ఓ కిరణ్ కుమార్

ఖానాపూరం సెప్టెంబర్ 04,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండలంలో పాఖల సరస్సు గత ఐదు రోజులు గా కురుస్తున్న వర్షానికి పూర్తి స్థాయి మత్తడి పోస్తున్నా సందర్భంగా నర్సంపేట ఆర్డిఓ కృష్ణవేణి,ఎంఆర్ఓ కిరణ్ కుమార్, పాఖల సరస్సుని,గండుతూా,నీటిమట్టం ఫీట్లను పరిశీలించి గండుతూా నుండి లికవుతున్న నీటిని చూసి అలాగే మత్తడిని పరిశీలించి,





అప్రమత్తం గా ఉండాలని అధికారులు సూచించారు.అనంతరం అశోక్ నగర్ టూ కొత్తగూడ వెళ్లే మెయిన్ రోడ్డు పై ఏటివాగు మత్తడిన్ని పరిశీలించి ఎవరు కూడా నీటిలో దిగకుండా జాగ్రత్త ఉండేటట్టు చూడాలని ప్రయాణికులుగాని, రైతులుగాని, ఎవరైన రోడ్డు పై నుండి పూర్తి నీరు పోయాకే ఈ రోడ్డు వైపునుండి వెళ్లాలని చెప్పారు. పోలీస్లు కూడా 24 గంటలు ప్రజలకు రక్షణ గా ఉంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సింబ్బంది, పోలీస్ సింబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుద్ధ ముక్క పై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రం

### హ్యాపీ టీచర్స్ డే చిత్రీకరణ

### సిద్ధార్థ ఉపాధ్యాయురాలు కాచవరపు సంధ్య ప్రతిభ





చెన్నారావుపేట సెప్టెంబర్ 4 (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కాచవరపు సంధ్య సుద్ధముక్క (చాక్ పీస్) పై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రాన్ని చిత్రీకరించారు. నేడు గురువారం సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సుద్ధముక్క పై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం, హ్యాపీ టీచర్స్ డే శుభాకాంక్షలను తెలియజేస్తూ తన మైక్రో ఆర్టిస్టు ప్రతిభ ద్వారా చిత్రీకరించి బుధవారం తన ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు సంధ్యను సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

## వరద ప్రవాహానికి కూలిన మంచి నీటి బావి



ఇనుగుర్తి, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల మంగళ్ తండా మరియు ముకుంద తండాకు చెందిన మంచినీటి బావి వరద ప్రవాహం వల్ల ఒడలతో సహా కూలిపోయి బురద నీటితో కలుషితమైంది.తండా వాసుల నిత్యావసరాలకు,త్రాగు నీటికి ఈ బావి నీటినే వాడుతారని అలాంటిది ఇప్పుడు ఉపయోగానికి వీలు లేకుండా అయిందని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మంచినీటి బావిని తిరిగి వినియోగంలోకి వచ్చేలా మరమ్మత్తులు చేయాలని తండా వాసులు కోరుకుంటున్నారు.

## వరద బాధితులను వెంటనే ఆదుకోవాలి

### బీజేపీ నియోజక వర్గ ఇన్చార్జి డాక్టర్ కంభంపాటి ప్రతాప్ డిమాండ్



నర్సంపేట సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) : అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను, ప్రజలను వెంటనే ఆదుకోవాలని బీజేపీ నియోజక వర్గ ఇన్చార్జి, అసెంబ్లీ కంటెస్టెంట్ అభ్యర్థి డాక్టర్ కంభంపాటి ప్రతాప్ డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో పంట నష్టపోయిన రైతులందరికీ వెంటనే ఎకరాకు 50వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, ఇండ్లు కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం చేయాలని అన్నారు.ఎన్ని వరదలు వచ్చిన ప్రభుత్వాల తీరు మారదం లేదని,వరద బాధితుల రక్షణ చర్యలు శూన్యమని అన్నారు.కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం భారీగా నిధులు కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, తెలంగాణ రాష్ట్రం దగ్గర ఎస్డీఆర్ఎఫ్ కింద 1300 కోట్లకు పైగా నిధులు,మరో 200 కోట్లు యూసీ నిధులు ఉన్నా కూడా వాటిని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగించడం లేదని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్న కనీసం పూర్తిస్థాయి నివేదిక కూడా సమర్పించని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు.

## గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు



పరకాల రూరల్ సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్: పరకాల మండలం కామారెడ్డి పల్లి మరియు అలియాబాద్ గ్రామాలలో పోలింగ్ బూత్ లను బూత్ ల వద్ద వసతులను పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పరిశీలించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పోలింగ్ బూత్ ల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించడం జరిగింది. అనంతరం కామారెడ్డి పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ నందు ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపును పరిశీలించి వైద్యం చేయించుకున్న వారికి ఇచ్చే మందుల వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ సూపర్వైజర్ నాగరాజు శర్మ , హెల్త్ అస్సెంట్ శ్రీధర్ ఆశాలు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అందరు నావాళ్లనుకునేటోడు ఇక లేడు

### అందనంత దూరంలో ముత్యం విజయ్

### కన్నీటి తో అంతిమయాత్రలో పాల్గొన్న బంధువులు, కాలనీ వాసులు, రాజకీయ నేతలు , ఆత్మీయులు, స్నేహితులు



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలో రెడ్డి నాయక్ కాలనీలో ముత్యాల శ్రీనివాస్ లేట్ ముత్యాల లక్ష్మి దంపతుల చిన్న కుమారుడు అయిన ముత్యాల విజయ్ అతి చిన్న వయసులోనే అందరి మనల్ని అందుకొని రాజకీయంగానే కాదు ఆర్థికంగా కూడా తనకున్న దాంట్లోనే పదిమందికి సహాయం చేస్తూ నోరారా ప్రతి ఒక్కరిని మనసారా ఆప్యాయంగా పిలిచేవాడు వారం రోజులు పాట మృత్యుతో పోరాడి మంగళవారం తుది శ్వాస విడిచారు. విధి ఆడిన నాటకంలో ఎవరికి అందనంత లోకంలోకి వెళ్లిపోయిన ముత్యాల విజయ్ అంతిమ వీడుకోల్లో భాగంగా బంధువులు, కాలనీ వాసులు రాజకీయ నేతలు, ఆత్మీయులు, స్నేహితులు, కన్నటి తో, మరియు పాలాభిషేకాలు, డప్పు చప్పులతో అతిమ యాత్రలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## నేలమట్టమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ



నెల్లికుదురు సెప్టెంబర్ 4 మెజర్ న్యూస్(సూర్య): గతమూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడబుధవారం నేలమట్టం అయింది.ప్రహరీ గోడ ఎత్తు తక్కువగా ఉండడంతోఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ గోడఒక రక్షణ లాంటిది, అలాంటిది గోడ కూలిపోవడంతో ఆరోగ్య కేంద్రంబహిరంగంగా అగుపడుతుంది, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రహరీ గోడ పునర్నిర్మాణ పనులు చేపట్టాలని మండలవాసులు కోరారు.

# వరద ఉద్ధృతితో కోతకు గురైన ఆర్అండ్‌బి రోడ్లు

### ప్రమాద భరితంగా చెన్నారావుపేట

### నెక్కొండ, నెక్కొండ-గూడూరు కు వెళ్లే ప్రధాన రహదారులు

### వాహనదారులు జర జాగ్రత్త

చెన్నారావుపేట సెప్టెంబర్ 4 (సూర్య మేజర్ న్యూస్): గత కొద్దిరోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు వరద ఉద్రితితో ఆర్ అండ్ బి రోడ్లు కోతకు గురయ్యాయి. చెన్నారావుపేట-నెక్కొండ, నెక్కొండ-గూడూరుకు వెళ్లే ప్రధాన రహదారులు ప్రమాద భరితంగా మారాయి. చెన్నారావుపేట గ్రామ శివారులో బతుకమ్మ మోడీ వద్ద గత కొద్దిరోజులుగా కురుస్తున్న ఎడతె





రిపిలేని వర్షాలకు వరద ఉధృతి ఎక్కువైంది. దీంతో ప్రధాన రహదారిపై నుండి వరద నీరు ప్రవహించడంతో ఒకవైపు రోడ్డు మొత్తం కోతకు గురైంది. అలాగే నెక్కొండ నుండి గూడూరు కు వెళ్లే ప్రధాన రహదారి తోపనగడ్డ తండా గ్రామ సమీపంలో వరద ఉధృతి కారణంగా రోడ్డుపై నుండి నీరు ప్రవహించడంతో ఒకవైపు రోడ్డు మొత్తం కోతకు గురైంది. వాహనదారులు ప్రయాణించేటప్పుడు ఎదురుగా వాహనాలు వస్తే రోడ్డు దిగారు అంటే ఇక అంతే సంగతులు. వాహనాలపై ప్రయాణించేవారు జర జాగ్రత్త సుమా. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోక ముందే కోతకు గురైన రోడ్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అంతేకాక కోతకు గురైన రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారులు, ప్రయాణికులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

### ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలి

### కాచి చల్లార్చిన నీటిని త్రాగాలి

### డిఎం హెచ్ఓ డాక్టర్ వెంకటరమణ

గీసుగొండ సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని,ప్రజలు తాజా ఆహారపదార్థాలను తీసుకోవాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ సూచించారు.బుధవారం గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వంచనగిరి గ్రామంలో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా వంచనగిరి లో డెంగ్యూ వ్యాధిగ్రస్తుని గృహాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి పలు సూచనలు చేశారు.గ్రామంలో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించి, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఇంటింటి జ్వర సర్వే చేపట్టి మందులు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. గ్రామంలో దోమల నివారణకు చేపడుతున్న యాంటీ లార్వెల్ ఆపరేషన్లను ఆయన పరిశీలించారు. ప్రజలు వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని,నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తీసుకోవద్దని,తాజాగా వేడిగా ఉన్న పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.గత 4



రోజులుగా వర్షాలు బాగా కురుస్తున్నందున వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, విస్తృతంగా వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ దేవేందర్,సిహెచ్ఓ మధుసూదన్ రెడ్డి,ఇంచార్జ్ ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, హెల్త్ సూపర్ వైజర్లు కిరణ్,సదానందం,ఫార్మసిస్ట్ సాగర్, హెల్త్ అసిస్టెంట్ రఘు ప్రసాద్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం




తొర్రూరు సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్( సూర్య): తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బొలుగాని రాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంగ్లము - 2, జువాలజీ ఒక పోస్టు ఖాళీగా ఉందన్నారు. సంబంధిత సబ్జెక్టులో పీజీలో ఓ సి, బి సి లకు 55% యస్సి ఎస్టి లకు 50% మార్కులు కలిగి ఉండాలన్నారు. సెట్/నెట్ /పి హెచ్ డి తో పాటు బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 9వ తేదీ సాయంత్రం 4:30 గంటలలోపు కళాశాలలో అందించాలన్నారు. కళాశాల విద్యా కమిషనర్ నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు కళాశాల జూనియర్ అసిస్టెంట్ టి . అమరేందర్ రెడ్డి ఫోన్ నెంబర్ 95421 10611 లో సంప్రదించాలన్నారు.



## విద్యార్థినిలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### ములుగు డిఎస్పి రవీందర్

తాడ్వాయి ఆగష్టు 04మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ములుగు డిఎస్పి రవీందర్ అన్నారు.బుధవారం అయన మేడారంలోని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 9,10 వ తరగతికి చెందిన 250 మంది విద్యార్థినిలకు జనరల్ నాలెడ్జి బుక్స్ డీఎస్పీ రవీందర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్కూలు స్థాయి నుండే పోటీ పరీక్షలలో విజయం సాధించడం కోసం ఎంతగానో ఉపయోగపడే జనరల్ నాలెడ్జ్ పట్ల అవగాహన పెంచుకోవాలని పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బండావత్ సాయిబాబా, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాంతక కోనో కార్పస్ చెట్లను తొలగించాలి

### మొగిలి రాజకుమార్ యాదవ్



కాటారం, సెప్టెంబర్ 04, మేజర్ సూర్య న్యూస్: ప్రాణాంతకమైన కోనో కార్పస్ చెట్లను రేగులగుడం గ్రామపంచాయతీ పరిధిలోని పల్లె ప్రకృతి వనంలోని గల చెట్లను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగిలి రాజకుమార్ యాదవ్ అన్నారు. రేగుల గూడెం స్పెషల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోనో కార్పస్ చెట్ల ద్వారా వీచే గాలి వలన చర్మ, శ్వాసకోశ వ్యాధులు సంభవించినట్లు శాస్త్రవేత్తలు, వైద్యులు సూచించారని తెలిపారు పది రకాల చెట్లు తాగే నీటిని ఒక కోనో కార్పస్ చెట్టు తాగుతుందని అన్నారు. ఇటీవల కొందరు శాస్త్రవేత్తలు కొనో కార్పస్ చెట్లు ప్రాణాంతకమని తక్షణమే తొలగించాలని ఆదేశించిన కొందరు అధికారులు పట్టించుకోలేదని అన్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి చెట్లను తొలగించాలని వినతి పత్రం ద్వారా మొగలి రాజ్ కుమార్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి విజయరాజు, మంత్రి నరేష్, బండం చంద్రశేఖర్, మంత్రి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ స్కూల్ బెల్ అందజేత



పెద్ద వంగర సెప్టెంబర్04 సూర్య మేజర్ న్యూస్: పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామంలో పూ ర్వం స్కూలు చదువుకునే ప్రతి సంవత్సరం ఏదో ఒక రూపంగా స్కూలుకు సహాయపడుతున్న దేశెట్టి వెంకటేష్ ప్రశాంత్ గత ఐదు సంవత్సరాల నుండి స్కూళ్లకు వారికి తోచిన సహాయం చేస్తూ గ్రామంలో యువత ముందుకు రావాలని సూచించారు ఈ సంవత్సరం సుమారు మూడువేల రూపాయలు పెట్టి ఎంపీపీ స్కూల్ కు ఎలక్ట్రిక్ స్కూల్ బెల్లను స్వచ్ఛందంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు యాకయ్య జెడ్పిఎస్ఎస్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ మరియు నరేష్ ఉపాధ్యాయ బృందం గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం, వైద్యం అత్యవసరం

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మరిపెడ, సెప్టెంబరు 04, మేజర్ న్యూస్(సూర్య): అధికారులు క్షేత్రస్థాయిలో ముంపు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ వారికి సహాయక చర్యలు అందించాలని, గ్రామాల్లో పారిశుధ్యం,వైద్య చికిత్సలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు తనకు నివేదిక అందించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు.బుధవారం ఆయన మరిపెడ మండలంలో ముంపునకు గురైన పురుషోత్తమయి గూడెం, బాలిని ధర్మారం ,సీతారాం తండ,ఉల్లేపల్లి గ్రామాలలో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి







అధికారులకు పలు సూచనలు చేశారు. బాలిని ధర్మారం లో 30 కుటుంబాల గృహాలులను సందర్శించి,జరుగుతున్న, సహాయక చర్యలు,ఇంటింటి సర్వే పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.సీతారరాం తండా,లో పరిశుభ్రత,వైద్య శిబిరాల నిర్వహణపై అధికారులకు తగు ఆదేశాలు సూచనలు జారీ చేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాగునీరు ,భోజనం వసతి కల్పించారు.బాధితులతో స్వయంగా మాట్లాడుతూ అందుతున్న సహాయక చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉల్లేపల్లి గ్రామంలో చేపడుతున్న సర్వే, బాధితులకు అందిస్తున్న సేవలను మరింత వేగంగా అందించాలని,వారి అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారిశుధ్యం, సానిటేషన్, వైద్య శిబిరాలు, రహదారుల మరమ్మత్తులు, తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు ప్రతినిత్యం పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలకు అందించే సేవలలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటమన్నారు. ఈ పర్యటనలో రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహారావు, డి ఆర్ డి ఓ పి డి మధుసూదన రాజు,డి సి ఓ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈఓ నర్మదా, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, తహసిల్దార్ సైదులు,ఎంపీడీవో విజయ, ఏపీఎం రాములు,డీటీ సుచిత్ర, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో

## మౌలిక వసతులు కల్పించాలి: జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



హనుమకొండ, సెప్టెంబర్,04 మేజర్ న్యూస్( సూర్య): అద్దె భవనాలలో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు ,కళాశాలల్లో ఆయా భవనాల యాజమాన్యమే మరమ్మతులు చేయించి సౌకర్యాలు మెరుగ్గా ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల స్థితిగతులపై ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, అద్దె భవనాల యాజమానులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.జిల్లాలోని సొంత భవనాలతో పాటు అద్దె భవనాలల్లో కొనసాగుతున్న విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్యతో పాటు తరగతి గదులు,వాటర్, విద్యుత్, డ్రైనేజీ సౌకర్యాల గురించి ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్ళని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు.అద్దె భవనాల లో గదులు, టాయిలెట్స్, డ్రైనేజీ, విద్యుత్, రంగులు వేయడం, డైనింగ్ హాల్, తదితర మరమ్మతు పనులను భవన యాజమాన్యమే పూర్తి చేయాలన్నారు.కాంపౌండ్ వాల్, భవనాలకు గ్రిల్స్ తప్పకుండా ఉండాలన్నారు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ మల్టీ జోనల్ ఆఫీసర్ అలివేలు, జిల్లా సమన్వయ అధికారి ఉమా మహేశ్వరి, హసన్ పర్తి , పరకాల, ఆత్మకూరు, ధర్మసాగర్, భూపాలపల్లి, హంటర్ రోడ్డు, ఎల్కతుర్తి, వరంగల్ వెస్ట్, శాయంపేట, వర్ధన్నపేట, తదితర పాఠశాలల ప్రిన్సిపాళ్లు,అద్దె భవనాల యజమానులు పాల్గొన్నారు.

# నేల కొరిగిన మావోయిస్టు అగ్రనేత

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్: మావోయిస్టు పార్టీ అగ్రనేత తొలితరం మావోయిస్టు నాయకుడు మాచర్ల ఏసోబు అలి యాస్ జగన్ అలియాస్ దాదా రణదేవ్ మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లో మంగళవారం జరిగిన ఎన్కౌంటర్ లో మరణించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర మిలిటరీ ఇన్చార్జ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ బార్డర్ ఇన్చార్జ్ గా కొనసాగుతున్న రణదేవ్ స్వస్థలం హనుమకొండ జిల్లాలోని కాజీపేట మండలం టేకుల గూడెం గ్రామం. 1980 లో మావోయిస్టు ఉద్యమంలో చేరిన ఆయన అంచలంచెలుగా కేంద్ర పార్టీలో కీలక స్థాయి కి చేరుకున్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి




## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్4, మేజర్ న్యూస్ (సూర్య): గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని,వివిధ శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో గణేష్ ఉత్సవాల నేపథ్యంలో రెవెన్యూ, పోలీస్,అగ్నిమాపక మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్తు, సాగునీటిపారుదల, మైనింగ్, మత్స్య, ఆర్ అండ్ బి, ఇతర శాఖల అధికారులతో పాటు గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులతో ఏర్పాట్లు,నిమజ్జనానికి సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లు, వివిధ శాఖల సమన్వయంతో నిమజ్జనానికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో పాటు గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నిమజ్జనం ప్రాంతాలలో ఒక్కో ప్రాంతంలో సీనియర్ జిల్లా అధికారితో పాటు మరొక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య, విద్యుత్తు, రెవెన్యూ, పోలీసు శాఖ, సాగునీటిపారుదల శాఖల అధికారులతో పాటు తగినంత సిబ్బంది నిమజ్జన ప్రాంతాలలో విధులు నిర్వర్తిస్తారన్నారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద తగినంత సిబ్బందిని విధులు నిర్వహించే విధంగా కేటాయిస్తామన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బందికి భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జన ప్రాంతాలలో క్రేన్లను సిద్ధం చేయాలని మైనింగ్ శాఖ అధికారులకు ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఉత్సవ కమిటీల ప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కలిసి గణేష్ ఉత్సవాల కు విజయవంతంగా పనిచేద్దామన్నారు. ట్రాఫిక్ కు ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా ఉత్సవాల నిర్వహణ కు కృషి చేయాలన్నారు. గణేష్ ఉత్సవాల కు అందరూ సహకరించాలన్నారు. వాహనాలను నడిపేందుకు మంచి డ్రైవర్ల నియమించుకోవాలని ఉత్సవ కమిటీల ప్రతినిధులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాల నిర్వహణకు తాము అంత సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలోని వరంగల్,హనుమకొండ, కాజీపేట ప్రాంతాలలో తాగునీరు, తదితర ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు.హనుమకొండ జిల్లా పరిధిలో సాగునీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో 8 చెరువుల వద్ద, అదేవిధంగా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 14 చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేస్తున్నట్లు సాగునీటిపారుదల, మున్సిపల్ అధికారులు వెల్లడించారు. గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరాను చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు. మండపాలకు అందించే విద్యుత్ సౌకర్యానికి ఎలాంటి రుసుము వసూలు చేయవద్దని ఆదేశాలు ఉన్నాయని పేర్కొన్నారు. నిమజ్జన ప్రాంతాల వద్ద వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని డిఎంహెచ్ఓ లలితా దేవి తెలిపారు.

అన్ని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా నిమజ్జన ఏర్పాట్లను చేస్తామని హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్ అన్నారు. పరకాల పరిధిలో ఐదు నిమజ్జన పాయింట్లు ఉన్నాయని ఆర్డీఓ డాక్టర్ నారాయణ పేర్కొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నిమజ్జనానికి సంబంధించి శోభాయాత్ర గురించి తమకు ముందస్తు సమాచారం అందించాలని, అందుకు తగిన బందోబస్తు ఏర్పాట్లను చేసేందుకు వీలుంటుందని అన్నారు. నిమజ్జనం చేసే చెరువుల వద్ద అధికారులు బారికేడింగ్ ఏర్పాటుచేయాలన్నారు. పోలీస్ బందోబస్తు ఏర్పాట్ల గురించి హనుమకొండ, కాజీపేట ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వై.వి గణేష్, ఆయా శాఖల ఉన్నతాధికారులు, గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.